తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
07 జనవరి 2025
పేజీలు : 08

## ప్రజావాణి దరఖాస్తులపై
# అలసత్వం తగదు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మిగతా 9లో..



## విద్యార్థులకు కుటుంబ విహార యాత్రలుగా
# మారుతున్న విజ్ఞాన విహార యాత్రలు

- విద్యార్థులు చదువులకు దూరం. వారి పైన ఆర్థిక భారం
- విద్యార్థి నాయకులు గడిపే సుజిత్ కుమార్

మిగతా 9లో..

## "జనంసాక్షి"
# కథనానికి స్పందన

- రెండు రోజుల్లో.."ఖాళీ చేయాల్సిందే"
- జహీరాబాద్ ఆర్టీసీ డిఎం జాకీర్ హుస్సేన్



మిగతా 9లో..

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిటిఓ మానస**

**వనపర్తి బ్యూరో జనవరి 06, (జనంసాక్షి):** ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, సహా ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రోడ్డు భద్రత మసొత్సవాల సందర్భంగా అధికారుల చేత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా రవాణా శాఖ అధికారి మానస ఆధ్వర్యంలో అధికారులందరి చేత రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. అందరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి నెలను జాతీయ రోడ్డు భద్రత మాసంగా ప్రకటించిన నేపథ్యంలో, ప్రతిరోజు రోడ్డు భద్రతపై విభిన్న అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించడమే కాకుండా ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని చెప్పారు. మనిషి జీవితం అనేది చాలా విలువైనదని హెల్మెట్ ధరించడం ద్వారా జీవితాన్ని కాపాడుకోవచ్చని చెప్పారు.





### జనవరి 8వ తేదీన బైక్ ర్యాలీ

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అందరికీ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు జనవరి 8వ తేదీన ఐడిఓసి నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ర్యాలీలో, అధికారులు, యువత, ప్రజలు హెల్మెట్ ధరించి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రతిజ్ఞ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు ఆరోగ్య
# సమాచార రిజిస్టర్లు పంపిణీ

- గ్రామాలు,ప్రతి గిరిజన తాండ వాసుల ఆరోగ్య సమాచారాన్ని ఇంటింటా సేకరించాలి
- లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బి. నారాయణస్వామి



మిగతా 9లో..

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పనులను
# పరిశీలించిన జిల్లా కలెక్టర్



మిగతా 9లో..

# అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల తుది జాబితా విడుదల

- అభ్యంతరాలు ఉంటే దరఖాస్తు చేసుకోండి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 6,(జనం సాక్షి):** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, సూచనల ప్రకారం ప్రత్యేక సవరణ 2025 లో భాగంగా మెదక్ జిల్లా పరిధిలోని 34-మెదక్, 37-నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన

మిగతా 9లో..

# ఎన్నికల హామీ మేరకు బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

• స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ప్రకటించాలి • ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు కెంచె శ్రీనివాస్



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 6, (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన కామారెడ్డి బిసి డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ప్రకటించాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు కేంచె శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం బీసీలను ఉపయోగించుకొని అధికారంలోకి వచ్చి సంవత్సరము పూర్తైన కామారెడ్డిలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ అమలు చేయక పోవటము సిగ్గు చేటని సోమవారం నారాయణపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెంచె శ్రీనివాసులు పత్రికా సమావేశంలో అన్నారు. 57 శాతం ఉన్న బీసీలను కాంగ్రెస్ పార్టీ చెప్పిన 42 శాతం రిజర్వేషన్ల ప్రకటించి అన్నింటిలో బీసీలకు న్యాయం జరిగేటట్లు చూస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని హెద్దవ చేశారు. స్వాతంత్రం సాధించి ఇన్ని సంవత్సరాలు కావస్తున్న రాజ్యాధికారంలో బీసీలకు సముచిత స్థానం లేకపో వడం విడ్డూరంగా ఉందని అన్నారు. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిందని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు ఉన్న రిజర్వేషన్లలో అప్పుడు కోత విధించి అధికారం కోల్పోయిందని ఇప్పుడు కాంగ్రెస్ అదే పల్లవి అందుకుంటున్నదని అన్నారు. మళ్ళీ అధికారం కోసం బీసీ రాగం ఎత్తుకుంటుందని అన్నారు. ఇలాంటి మొసాలని ప్రజలు నమ్మే స్థితిలోలేరని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొల్లంపల్లి వెంకట్రాములు, జిల్లా ఉపాధ్యక్షులు కెంచె ఉదయ భాను, పట్టణ ఓబీసీ మో అధ్యక్షులు నక్క సత్యనారాయణ, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అబంగాపూర్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన

• విఘ్నాలు తొలిగి విజయం ప్రసాదించాలని గణపతి హెూమం నిర్వహించిన ఉద్యోగులు



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 6, (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ధర్నా సెంటర్ దగ్గర సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మె 26వ రోజున ఉద్యోగులు వినూత్న నిరసన తెలిపారు. సోమవారం సమగ్ర ఉద్యోగులు తమకు ఉన్న విఘ్నాలు తొలిగి తాము అనుకున్న కార్యంలో విజయం సాధించాలని సమ్మె శిబిరంలో విజయ గణపతి, దుర్గ హెూమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ జాక్ గౌరవ అధ్య క్షులు నారాయణ, అధ్యక్షులు ఎల్లాగౌడ్ మాట్లాడుతూ గత 28 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు శాంతియుత సమ్మె కొనసాగిస్తూ ఉంటే కొందరు అధికారులు ఉద్యోగులకు ఫోన్ చేసి ఉద్యోగంలో చేరకుంటే మిమ్మల్ని ఉద్యోగంలోనుండి టెర్మినెట్ చేస్తాం అని బెదిరిస్తున్నారని అన్నారు. మేము మా న్యాయమైన డిమాండ్ల నెరవేర్చాలని సమ్మె చేస్తున్నామని మా డిమాండ్లపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వకుండా మమ్మల్ని ఇలా గందరగోళానికి గురిచేయడం సరికాదని అన్నారు. అధికారుల తీరు మంచిది కాదని అధికారులు సమ్మెలో ఉన్నవారికి సహకరించి మా న్యాయమైన కోరికలు అమలు అయ్యేలా ప్రభుత్వంతో మాతరుపున మాట్లాడా లని కోరారు.అలాగే ప్రభుత్వం ఉద్యోగులతో చర్చించి మా డిమాండ్లను నెరవేరేలా చూడాలని కోరారు. జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సిఎం దిష్టిబొమ్మ దహనం



**పెబ్బేరు, జనవరి 6, (జనంసాక్షి):** ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. సోమవారం రైతు బంధు 15, వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పెబ్బేరు పుర పరిధిలోని బిఆర్ఎస్ మండల,పట్టణ అధ్యక్షులు వనం రాములు దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సిఎం దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ వైస్ చైర్మన్ కర్రెస్వామిలు మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు వ్యవసాయం దండగ అంటే కెసిఆర్ ప్రభుత్వం వచ్చాక దండగ కాదు వ్యవసాయం పండగ అనేలా వ్యవసాయాన్ని మార్చారని గుర్తు చేశారు. రుణమాఫీ లక్ష అంటే 2 లక్షలు అంటివి కాని, పూర్తి స్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. ఎన్నికల ముందు ఏడాదికి రైతులకు ఎకరాకు 15 వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు 12 వేలు ఇస్తామని చెప్పడం మోసం చేయడం అవుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిన్న ఎల్లారెడ్డి నాయకులు పెద్దింటి వెంకటేష్, విశ్వరూపం, శంకర్ నాయుడు, రాజశేఖర్, గోవిందు నాయుడు, మధు సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్ యాదగిరి గట్టు మొగులయ్య రామన్ గౌడ్ గోవిందు నాయుడు, వెంకటయ్య, వేణు గోపాల్, బాలస్వామి, శ్రీరాములు, బీచుపల్లి, రాజశేఖర్ గౌడ్, చెన్నయ్య, బాలస్వామి, రాముడు, మూర్తి, నాగిరెడ్డి, పరమేష్ నాయి, సందీప్ రెడ్డి, మన్యం కొండల్ హర్షవర్ధన్ రెడ్డి గోకరి పబ్బ శేఖర్ గౌడ్, బస్వరాజ్ గౌడ్, వేణు, వడ్డే సీను సురేష్ రాముడు రమేష్ శేఖరాచారి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి



**పెబ్బేరు, జనవరి 6, (జనంసాక్షి):** పెబ్బేరు మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో బి.ఆర్.ఎస్ నాయకులు ఖాజాశంశుద్దీన్ కుతూరు సబియా వివాహ వేడుకల్లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కర్రె స్వామి పట్టణ అధ్యక్షులు, దిలీప్ రెడ్డి, నాయకులు పెద్దింటి. వెంకటేష్, మజీద్, ఎల్లా రెడ్డి, ఎల్లయ్య, వడ్డె రమేష్ సహదేవుడు శేఖర్ గౌడ్ శీను వేణు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయి తెలుగు ప్రతిభా పరీక్షలో ఎంపికైన ఉర్కొండ విద్యార్థులు




**ఉర్కొండ, జనవరి 06, (జనంసాక్షి):** కల్వకుర్తి పట్టణంలో డివిజన్ స్థాయిలో తెలుగు ప్రతిభా పరీక్షలో ఉర్కొండ మండలంలోని శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. జ్యోతిక (ప్రథమ స్థానం), తరుణ్ (ద్వితీయ స్థానం) సాధించారు. విద్యార్థుల విజయం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్ సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు అన్ని రంగాలలో పాల్గొని విజయాలు సాధించాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ రామ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రైతు బంధు మోసంపై పేటలో బిఆర్ఎస్ ధర్నా



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 6, (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీనీ విస్మరించి రైతులను ఈ ప్రభుత్వం మోసం చేయడాన్ని నిరసిస్తూ సోమవారం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్థానిక సత్యనారాయణ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు రాష్ట్రం అప్పులపాలు అయిందని, అబద్ధాలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్న దన్నారు.కాంగ్రెస్ పార్టీని ఎండగడదామన్నారు. తెలంగాణాలో ఏం జరుగుతుందో వివరంగా ప్రజలకు వవరించాలని పిలుపునిచ్చారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా, రైతాంగానికి సంఘీభావంగా పార్టీ నాయకులు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు వేపూర్ రాములు, చెన్నారెడ్డి, లక్ష్మీకాంత్, సురేందర్, వీరేష్ (అప్పి) కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీఎస్‌యుటిఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన

• మండల విద్యాధికారి టి.హనుమంతు



**శ్రీరంగాపూర్, జనవరి 6, (జనంసాక్షి):** స్థానిక మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి శ్రీ టి. హనుమంతు మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగ టీఎస్‌యుటిఎఫ్ నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికై ఉపాధ్యాయులు పునరంకితం కావాలని కోరారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కురుమన్న, చిన్నస్వామి గార్లు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుతూనే ఉపాధ్యాయుల హక్కులకై నిరంతరం పోరాటం చేస్తామని, ప్రభుత్వం బడ్జెట్లో విద్యా రంగానికి 15% నిధులు కేటాయించాలని, మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన డిటెన్షన్ విధానం వల్ల పిల్లలు బడికి దూరమై బాల కార్మికులు తయారయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కోశాధి కారి తిమ్మప్ప, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్య క్షులు సమ్రీన్, రమేష్ కోశాధికారి రమేష్ సీనియర్ నాయకులు శివ శంకర్, వెంకటస్వామి, నాయకులు నరసింహ, ఆంజనేయులు, నవీన్, రవి, వెంకటేష్, కొండలయ్య, ఉపాధ్యాయులు నరేష్, మేఘారెడ్డి, మోహన్ రాజు కృష్ణమూర్తి, మహిళా ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## నర్వలో దిగ్విజయంగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**నర్వ, (జనంసాక్షి):** నర్వ మండల కేంద్రంలో సోమవారం రోజున జనంసాక్షి నూతన క్యాలెండర్, ఎంపీడీఓ శ్రీనివాస్ చేతుల మీదుగా, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ, కురుమయ్య చేతులమీదుగా, ఏంఆర్ఓ మల్లారెడ్డి చేతుల మీదుగా ఒకే రోజు ఆవిష్కరిచడం జరిగింది. ప్రజల సమస్యలను ప్రభుత్వంనికి చేరావేసే దిశగా జనంసాక్షి ముందంజలో ఉన్నదని తెలిపారు. పత్రికేయ మిత్రులు ప్రశ్నించే కోణంలో ముందుంటారని, నిజాన్ని నిర్భయంగా రాయగల సత్తా ఉన్నవారాని, ప్రభుత్వం పథకాల అమలు తిరును ప్రజలకు తెలిసేలా చేస్తారని తెలిపారు.

## సైనిక్ స్కూల్లో చేరితే ఉజ్వల భవిష్యత్తు
## సైనిక స్కూల్ విద్యార్థి శ్రీ పాల్ రెడ్డి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, జనవరి 6, (జనంసాక్షి):** సైనిక్ స్కూల్లో చేరితే ఉజ్వల భవిష్యత్తు,దేశ సేవ చేసే భాగ్యం కలుగుతుందని సైనిక్ స్కూల్ విద్యార్థి జట్రం శ్రీపాల్ రెడ్డి తన అనుభవాలను విలేకరులతో పంచుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మద్దూరు మండలం లోని చెన్వెర్ గ్రామానికి చెందిన జట్రం సొంభూపల్ రెడ్డి శ్రీదేవిల మొదటి కుమారుడు ఒక టవ తరగతి నుండి 5వ తరగతి వరకు పాలమూరు కేంద్రంలో విద్య అభ్యసించాడు. నేడు తమిళనాడులో రాష్ట్రంలో అమరావతినగర్ సైనిక పాఠశాలలో 7 వతరగతి చదువుతున్నట్లు విద్యార్థి జెట్రెం శ్రీ పాల్ రెడ్డి తెలిపారు. సైనిక పాఠశాలలో చదివి దేశంలో కోసం సేవ చేస్తూ నాతల్లి దండ్రుల ఆశయం నేరా వేర్చుతాన్నారు తెలంగాణాలో చాలా మంది విద్యార్థులు. సైనిక స్కూల్‌లో అర్హత సాధించి దేశం కోసం సేవ చేయాలన్నారు సైనిక స్కూల్ దరఖాస్తు చివరి తేదీ జనవరి 13వ తేదీలోపు 2025 -26 సంవత్సరానికి గాను 6వ తరగతి నుండి 9 వరకు విద్యార్థులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని సూచించారు. సైనిక్ స్కూల్లో చేరి దేశానికి సేవ చేయాలని పిలుపనిచ్చారు.

## డైరీని ఆవిష్కరించిన ఎస్ఇ తిరుపతిరావు




**గద్వాల నడిగడ్డ, జనవరి 6, (జనంసాక్షి):** జోగులాంబ జిల్లా కేంద్రంలోని ఎస్ఇ ఆఫీస్ నందు సోమవారం టిఎస్ఇఇయు 327 ఐఎన్‌టియుసి డైరీని ఎస్ఇ తిరుపతిరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి రావు మాట్లాడుతూ 32 7 యూనియన్ సభ్యులందరికీ శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఎం,పి పులికొండ, ఏడిఇలు సత్తార్ భాష, మక్బూల్, రమేష్‌లు, ఏఇ అనిల్ కుమార్, సబ్ ఇంజనీర్ కబాలి, సిబ్బంది. సురేష్, యుగంధర్, భాస్కర్, ప్రసాద్, ఉదయ్ కిరణ్, దేవేంద్ర, అశోక్, ఆంజనేయులు, వెంకట్ రాములు, మురళి, పరమేష్, లక్ష్మి, శ్రీయుత, రుబికమ్మ పాల్గొన్నారు.

## శివ పార్వతిల విగ్రహాలు అప్పగింత



**గద్వాల నడిగడ్డ, జనవరి 6, (జనంసాక్షి):** శివ పార్వతి విగ్రహాలను జోగులాంబ గద్వాల జిల్లా రామాపురం గ్రామ ఉభయ రామలింగేశ్వర ఆలయానికి తిరుపతికి చెందిన ఇంజనీర్ సురేష్ సోమవారం తిరుపతిలో విగ్రహాలను గ్రామానికి చెందిన వారికి అప్పగించారు. ఈ విగ్రహాలను ఈరోజు రామాపురం గ్రామములో భాజా భజంత్రీలతో ఊరేగింపుగా వెళ్లి ఉభయ రామలింగేశ్వర ఆలయంలో ఉంచి శివరాత్రి లో విగ్రహ ప్రతిష్ట చేస్తామని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా విగ్రహ దాత కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు సల్కాపురం దామోదర్ రెడ్డి, గార్లపాటి గజేందర్ రెడ్డి, గార్లపాటి భీమేశ్వర్ రెడ్డి, ప్యాట్ల లక్ష్మిరెడ్డి, పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో మేకలు మృతి



**బిజినపల్లి, జనవరి 6, (జనంసాక్షి):** విద్యుత్ ఘాతానికి గురై మేకలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జంగం నాగయ్య అనే మేకల కాపరి తన మేకలను తీసుకొని మేపడానికి వెళ్లిన క్రమంలో అదే గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి అనే రైతు పొలంలో ఇనుప విద్యుత్ స్తంభం ఉండడంతో మేకల మృతి చెందాయి.

## కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలన్నీ
# ప్రజలకు అమలు చేయాలని టిఆర్ఎస్ ధర్నా



**శ్రీరంగాపూర్, జనవరి 6, (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో బిఆర్ అంబేద్కర్ చౌరస్తాలో టిఆర్ఎస్ నాయకులు రైతులకు కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో పాటు రైతు భరోసా పథకం కింద ఏడాదికి 15000 రూపాయలు ఇస్తామని ప్రకటించి ఇప్పుడు ముఖ్యమంత్రి మాట మార్చిరైతులకు రైతు భరోసా కింద 12000 రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మానం చేసి రైతులను మోసం చేస్తుందనీ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేయడం జరుగింది. కాంగ్రెస్ ముఖ్యమంత్రికి ఆర్థిక పరిస్థితులపై అవగాహన లేనందున పథకాలను అమలు చేయలేకపోతున్నాడని, మేనిఫెస్టోలో పొందుపరిచిన 6 గ్యారంటీల్లోపే ఒక్క పథకాన్ని సరిగ్గా అమలు చేయలేకపోతున్నారనిఅందుకే రైతులకు రెండు లక్షల పూర్తి రుణమాఫీ చేయలేక మాట మార్చి రుణమాఫీ పూర్తయింది. అనడం రైతులపై ముఖ్యమంత్రి కున్న ప్రేమ ఏంటో మరి రైతు భరోసా పై మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నిరసన కార్యక్రమం వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యం లో మండల కేంద్రంలో టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో రైతు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. కాంగ్రెస్ ప్రకటించిన 6 క్యాలెండర్ వెంటనే తెలంగాణ ప్రజలందరికీ అమలు చేయాలని ఈ నిరసన కార్యక్రమం ద్వారా ప్రభుత్వానికి సూచిస్తూ పథకాలు అమలు చేయలేకపోతే వెంటనే ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసుకొనిప్రజలకు క్షమాపణ చెప్పాలని ధర్నా కార్యక్రమంలో ప్రభుత్వాని హెచ్చరించడం జరిగింది. కావున ఈ నిరసన కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ జగన్నాథం నాయుడు, మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులుగౌడ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఆర్ వెంకట స్వామి, రాధాకృష్ణ, బక్కన్న, సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శివ సాగర్ మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, ఉద్యమకారులు, బిసి, యస్సి, యస్టి, మైనారిటీ, మహిళాలు, యూత్, రైతు కమిటీల అధ్యక్షులు, మాజీ వార్డు నెంబర్లు, వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, వివిధ కమిటీల అధ్యక్షులు, అందరు మరియు రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయుల
# మేధో శక్తిని పెంపొందించాలి

- మండల విద్యాధికారి ఎస్ జయరాములు



**పెబ్బేరు, జనవరి 6, (జనంసాక్షి):** పెబ్బేరు పట్టణంలో జడ్పీహెచ్ఎస్ పెబ్బేర్ నందు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి ఎస్ జయరాములు మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్‌లు ఉపాధ్యాయులో ఉన్న సందేహాలను నివృతి పరిచేలా ఉండాలని, ప్రతి ఉపాధ్యాయుడు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్లో పాల్గొనివిద్యలో వివిధ నైపుణ్యాలు నేర్చుకోవాలని, మారుతున్న కాలానుగుణంగా మార్పులకు అనుగుణంగా విద్యలో మేలుకోవాలి నేర్చుకోవాలని తెలియజేశారు.కార్యక్రమంలో పెబ్బేరు స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఏ విష్ణువర్ధన్ రావు, గుమ్మడం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వి.నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో రాణించాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద గౌడ్



**మాగనూర్, జనవరి 6, (జనంసాక్షి):** రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో రాణించి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్ అన్నారు. ఈనెల 4న మక్తల్‌లో జరిగిన ఎస్‌జిఎఫ్ జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలలో మాగనూరు పాఠశాల విద్యార్థులు శ్రావణి ఐదు కిలోమీటర్ల సైకిలింగ్ పోటీలలో మొదటి స్థానం, దర్శన్ రెండవ స్థానం శివలీల, అఖిల జిల్లా స్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం జరిగిందని ప్రధానో పాధ్యాయులు మురళిదర్ రెడ్డి పిడి రాకేష్ శర్మ తెలిపారు. వీరు ఈ నెలలో హైదరాబాదు కీసరలో 7,8 తేదిన జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని అన్నారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు అభినందించారు. ఉపాధ్యాయులు రాఘవేందర్ చారి, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విహార యాత్రకు పాక్స్ చైర్మన్ ఆర్థిక సహాయం



**శివ్వంపేట, జనవరి 6, (జనంసాక్షి):** వెంకట్రాం రెడ్డి గొప్ప ఉదారవాది అని పలువురు టీచర్లు అభివర్ణించారు. మండల పరిధిలోని కొంతాన్ పల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు విహార యాత్రకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే పలువురు విద్యార్థులు చింతల వెంకట్ రాం రెడ్డిని దగ్గరకు వెళ్లి సోమవారం ఆయనను నేరుగా కలిసి తమ యొక్క విహారయాత్రకు ఆర్థిక సాయం కావాలని కోరడంతో విద్యార్థులు అడిగిన వెంటనే కాదనకుండా పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి తన సొంత నిధులతో 15 వేల రూపాయల ఆర్థిక సహాయం విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు, టి.రవీందర్ రెడ్డి, దుర్గారెడ్డి, లక్ష్మణ్ చారి, చాకలి శ్రీనివాస్, వడ్ల శ్రీనివాస్, బొల్లారం శ్రీకాంత్, బొల్లారం భాను ప్రకాష్, సారా మోహన్లాల్, స్వామి, సీవీఆర్ యూత్ సభ్యులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన వారోత్సవాల అవగాహన ర్యాలీ



**జిన్నారం, జనవరి 6, (జనంసాక్షి):** గుమ్మడిదల మండల యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో ఆంటీ డ్రగ్స్ నివారణకు అవగాహనా ర్యాలీ సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామిక వాడాలో బొంతపల్లి గ్రామ పరిధిలో మండల యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో మండల ఎంపిడిఓ ఉమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని ఆంటీ డ్రగ్స్ నివారణకు బొంతపల్లి కమాన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. యువత మద్యం, గంజాయి, డ్రగ్స్, గుట్కా వంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా స్వామి వివేకానంద స్ఫూర్తి తో ముందుకు సాగాలని జానపద కళాకారుల గీతాలతో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు జనచైతన్య కళాసంస్థ నాయకులు వి.ఎం.ఎల్లయ్య, మందభాస్కర్ రెడ్డి, చెన్నం శెట్టి ఉదయ్ కుమార్, సరెడ్డిగారి బిక్షపతి రెడ్డి, కళాకారులు రవి, శ్రీకాంత్, కృష్ణ పాండు, యువజన నాయకులు, యం.ప్రసాద్, విష్ణువర్ధన్, సుదర్శన్, యం. రమేష్, రవి, బొంతపల్లి నూతన హమాలీ సంఘము నాయకులు, కృష్ణ, శ్రీకాంత్, దాసు, ఏడుకొండలు, శేకర్, ఈశ్వర్ యువకులు పాల్గొన్నారు.

## యదేచ్ఛగా మట్టి రవాణా



**మనోహరబాద్ మండలం, జనవరి 6, (జనంసాక్షి):** :మనోహరబాద్ మండలం కూచారం గ్రామానికి చెందిన తండలలో సీలింగ్ భూమిలో యదేచ్ఛగా కొనసాగుతున్న అక్రమ మట్టి దందా, నిమ్మకు నీరెత్తినట్టు పట్టించుకోని అధికారులు, సీలింగ్ భూమిలో మట్టి తీయడంతో పొలాల వద్దకు వెళ్లి దారి పక్కన మట్టి తీయడంతో పెద్ద గుంతలు ఏర్పడటం వల్ల గ్రామస్తులు జారి గుంతలో పడి తిప్ర్త ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే అధికారులు స్పందించి మట్టి మాపియదారుల పైన చర్యలు తీసుకోవాలని గ్రాస్తులు కోరుతున్నారు.

## స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

- వివేకనంద 162వ జయంతి పరిష్కరించుకొని వ్యాసరచన పోటీలు



**జిన్నారం, జనవరి 6, (జనంసాక్షి):** గుమ్మడిదల మండలంలోని మైత్రి ఫౌండేషన్, ఏబీవీపీ సంయుక్త నాయకులు స్వామి వివేకానంద స్ఫూర్తితో నేటితరం యువత ముందుకు సాగాలని మైత్రి ఫౌండేషన్ ఏబీవీపీ సంఘాల నాయకులు తెలిపారు. స్వామి వివేకానంద 162 వ జయంతి పురస్కరించుకొని గుమ్మడిదల గ్రామంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు వివేకానంద మైత్రి ఫౌండేషన్ ఏబీవీపీ సంయుక్త నాయకుల ఆధ్వర్యంలో వివేకానంద జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి చిన్న వయసు నుండే ప్రపంచ దేశాలకు భారత దేశ గొప్పతనాన్ని చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానందాన్ని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో నేటితరం యువత ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, మైత్రీ ఫౌండేషన్ చైర్మన్ చెన్నం శెట్టి ఉదయకుమార్ సభ్యులు నవీనసాగర్, శ్రీకాంత్, ఏబీవీపీ రాష్ట్ర మీడియా కో కన్వీనర్ ఉదయ్ సాగర్ మణికంఠ, శివ, మణి కిరణ్ పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు

**తూప్రాన్, జనవరి 6, (జనంసాక్షి):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తెలిపారు. తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో 2వ వార్డు బుడగ జంగాల కాలనీ నుండి, భారీగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ముగ్ధులై గజ్వేల్ మాజీ శాసనసభ్యులు సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు, నర్సారెడ్డి అధ్యక్షతన, మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలను కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీకి చేరిన వారికి తాను అండగా ఉంటానని వారికి ఏ సహాయం కావాలన్నా తాను చేస్తానని తెలిపారు. పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో చంద్రం, నర్సింలు, సత్యం, వెంకటయ్య, నరేందర్, రమేష్, యాదగిరి, వసంత్, రాజు, సంజీవ్, ఆంజనేయులు, అజయ్ శంకర్, రవి, సత్యనారాయణ ముఖ్య నాయకులు చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి ఉమార్, దుర్గం నాగేష్, బొల్లునాగులు, బొంది సిద్ధిరాములు గౌడ్, దామోదర్ రెడ్డి, తిమ్మాపురం నర్సింలు, మామిండ్ల శ్రీనివాస్ ఎన్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## తహాసిల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**కోహెడ, జనవరి 06, (జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ కోహెడ మండల ఉపాధ్యక్షులు తిప్పారపు నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం కోహెడ మండల తహాశీల్దార్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు పంటలకు 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి 12 వేల రూపాయల ఇస్తామని మాట మార్చుడం పైన తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఏటా 15 వేలు రైతు భరోసా ఇస్తామని ఏడాది పాటు ఊరించి, ఊరించి చివరికి 12 వేల రూపాయలు ఇస్తామని ఉసురు తీసిన ముఖ్యమంత్రి మోసానికి నిరసనగా మండలం కేంద్రంలో నిరసన కార్యక్రమాలు రైతులతో కలిసి కాంగ్రెస్ హామీ పై నిరసన కార్యక్రమం చేపట్టారు.

## ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించండి

- ప్రజావాణికి 85 దరఖాస్తులు
- కలెక్టర్ వల్లూరి క్రాంతి



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 06, (జనంసాక్షి):** ప్రజల సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా అధికారులు విధులు నిర్వహించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి 85 మంది సమస్యల పరిష్కారం కోసం అర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో న్యాయం పొందేందుకు ఈ కార్యక్రమం మంచి వేదికగా మారిందని పేర్కొన్నారు. అర్జీలు అన్నింటినీ తక్షణమే పరిష్కరించి సంబంధిత అధికారులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రధాన సమస్యలపై అధికారులు దృష్టి సారించి సమస్యల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ డిఆర్ఓ పద్మజ రాణి ఆర్డీవో రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల గొంతుక 'జనంసాక్షి'

- క్యాలెండర్ ఆవిష్కరణలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్





**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 6, (జనంసాక్షి):** ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ ప్రజల గొంతుకగా జనంసాక్షి దినపత్రిక ప్రజల మన్ననలు చురగోంటుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సోమవారం సదాశివపేటలోని ఎమ్మెల్యే నివాసంలో 'జనంసాక్షి' 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు పత్రికా రంగంలో ఎప్పటికప్పుడు నికార్సైన వార్తా కథనాలు అందిస్తూ ప్రజల్లో చెరగని ముద్ర వేసిదన్నారు. 'జనంసాక్షి' దినపత్రిక ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తూ సమాజానికి అండగా నిలుస్తుం దని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న జనంసాక్షి దినపత్రికకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మల్లేశం, కొండాపూర్ విలేకరి బాలయ్య ఉన్నారు.

## ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఓబీసీ మోర్చా ఇంచార్జ్ గాజుల అనిల్



**జోగిపేట, జనవరి 06, (జనంసాక్షి):** ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసి ఎన్నికల్లో గెలిచినాక వాగ్దానాలు మరిచిపోయిందని ఓబీసీ మోర్చా అందోల్ ఇంచార్జ్ గాజుల అనిల్ అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన వాగ్దానాలను ఏ ఒక్కటి కూడా సరిగా చేయలేక పోతున్నారన్నారు. రైతు పక్షపాతి అని రైతులకు ఇప్పట వరకు సరైన న్యాయం చేయలేకపోయారు అన్నారు. ఆరు గ్యారెంటీలను కూడా సరిగా అమలు చేయలేదన్నారు. బీసీ డిక్లరేషన్ కూడా మర్చిపోయారన్నారు. వాగ్దానాలను ప్రజలు మర్చిపోవడం కోసం హైడ్రా అనే డ్రామాను తెరపైకి తెచ్చరన్నారు. ఓబీసీ మోర్చా అందోల్ నియోజకవర్గం ఇంచార్జ్ గాజుల అనిల్, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, ఆంజనేయులు, వినోదులు, పాల్గొన్నారు.

## రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం పూటకో మాట

- స్థానిక ఎన్నికల గండాన్ని దాటేందుకే కాంగ్రెస్ సర్కార్ కొత్త ఎత్తుగడ
- యాసంగిలో సుమారు 66-70 లక్షల ఎకరాలకు కోతపెట్టిన రేవంత్ సర్కార్
- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



**హుస్నాబాద్, జనవరి 06, (జనంసాక్షి):** తెలంగాణ అభివృద్ధి ప్రదాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాడు ఇచ్చిన మాట ప్రకారం రైతుల పట్ల బంధువుగా మారి రైతుబంధు సకాలంలో అందిస్తే రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం పూటకో మాట మారుస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ నిప్పులు చెరిగారు. సోమవారం హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## జనంలోకి 'జనంసాక్షి '

• కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు




**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 06, (జనంసాక్షి):** నిత్య నూతన కతనాలతో పాటకులను మెప్పిస్తూ 'జనంసాక్షి 'దినపత్రిక జనంలోకి దూసుకు పోతుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు అన్నారు. సోమవారం సదశివాపేటలోని పిఎంఆర్ కార్యాలయంలొ జనంసాక్షి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనతి కాలంలోనే జనంసాక్షి దినపత్రిక పాఠకుల మనసులను చూరగొన్నదన్నారు. ప్రజలకు ఉపయోగపడే మంచి కథనాలు ప్రచురించాలని ఆకాంక్షించారు. అనంతరం జిటిఆర్ ఫౌండేషన్ చైర్మన్ తుల్జారాం జనం సాక్షి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. జనంసాక్షి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మల్లేశం, కొండాపూర్ విలేఖరి బాలయ్య ఉన్నారు.

## ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక దిగుబడి

• రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట సాగు అవగాహన సదస్సులో ఏఓ జావీద్




**రేగోడు, జనవరి 06, (జనంసాక్షి):** ఆయిల్పామ్ సాగుతో రైతులు అధిక దిగుబడులను పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి జావిద్ అన్నారు. సోమవారం రేగోడ్ రైతు వేదికలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆయిల్ పామ్ టెక్నికల్ సలహాదారులు డాక్టర్ రంగనాయకులు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుకు ఉద్యానవన శాఖ ద్వారా మొక్కలపై రాయితీతో పాటు నాలు గేళ్ల పాటు తోట నిర్వహణ, అంతర పంటల సాగు రాయితీ కలిపి రూ28,450 సొమ్మును రైతుల ఖాతాకు జమ చేస్తారన్నారు. 2024-25 సంవత్సరానికి గాను జిల్లాకు 2,000 ఎకరాల్లో ఆయిల్పామ్ తోటల సాగుకు ప్రణాళిక చేసినట్లు వివరించారు. అనంతరం మండలంలోని ప్యారారం గ్రామంలో నరిసింగరావు రైతు యొక్క భూమిలో పండిస్తున్న ఆయిల్ పామ్ పంటను పరిశీలించి తగు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్పామ్ టెక్నికల్ సలహాదారులు డాక్టర్ రంగనాయకులు, ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ కృష్ణ, వ్యవసాయ అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాఘవాపురం మాజీ సర్పంచ్ మన్నే యాదగిరి మృతి



**సిద్దిపేట బ్యూరో, జనవరి 6, (జనంసాక్షి):** సిద్దిపేట రూరల్ మండ లం రాఘవాపురం మాజీ సర్పంచ్ మన్నే యాదగిరి గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ. సోమవారం రోజు మృతి చెందారు. బీజేపీ సీనియర్ రాష్ట్ర నాయకులుగా బీజేపీ పార్టీలో అనేక సంవత్సరాల నుండి సేవలు అందించారు. ఆయన మృతి పట్ల మాజీ మంత్రి హరీష్ రావ్, బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావ్, సిద్దిపేట రూరల్ మండలం ఎంపీపీ శ్రీదేవి చందర్ రావు, తాజా మాజీ సర్పంచ్‌లు. రాఘవాపురం సీనియర్ నాయకులు ఉప్పరపల్లి, సత్యం గౌడ్, అశోక్ గౌడ్, భరిగల నర్సింలు, ఏర్వ. రమేష్ సంతాపం తెలిపారు...

## నిరుపేద మృతుని కుటుంబానికి ఎన్ఆర్ఐ అమరేందర్ రెడ్డి సాయం

**చేర్యాల, జనవరి 06, (జనంసాక్షి):** చేర్యాల మండలంలోని పెద్ద రాజుపేట గ్రామానికి చెందిన మేకల రమేష్ (35) అనే యువకుడు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎన్ఆర్ఐ పెడుతల అమరేందర్ రెడ్డి తన సోదరుడైన ముస్త్యాల తాజా మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు అందించి దాతృత్వం చాటుకున్న అమరేందర్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్రాంతి లోపు చేర్యాలను డివిజన్‌గా ప్రకటన చేయాలి

• జేపీసీ చైర్మన్ వకుళభరణం నర్సయ్య పంతులు



**చేర్యాల, జనవరి 06, (జనంసాక్షి):** సంక్రాంతి లోపు చేర్యాలను రెవిన్యూ డివిజన్‌గా ప్రకటన చేయాలని జేఏసీ చైర్మన్ వకుళభరణం నరసయ్య పంతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటన చేయాలని కోరుతూ సోమవారం చేర్యాల అంగడి బజార్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కలెక్టరేట్ కార్యాలయం వరకు వాహనాల్లో ర్యాలీగా తరలి వెళ్లి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ నరసయ్య పంతులు మాట్లాడుతూ. చేర్యాల పోరాటాల గడ్డగా ఎంతో చరిత్ర కలిగిన ప్రాంతంగా ఉండి నియోజకవర్గ కేంద్రంగా తాలూకాగా వెలుగు వెలిగి నేడు అస్తిత్వాన్ని కోల్పోయిందని, ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక మేరకు సంక్రాంతి లోపు చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం తనను జేఏసీ చైర్మన్ గా నియమించి ప్రజలు ఉద్యమంలో ముందుకు సాగుతున్నారని ఆయన అన్నారు. రెవెన్యూ డివిజన్ సాధన కోసం తన నియామకానికి కృషి చేసిన రాజకీయ పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేసిన నాయకులు అంకుగారి స్వరూపరాణి శ్రీధర్ రెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, ఒగ్గు రాజు, బూరుగు సురేష్ గౌడ్, ఉల్లంపల్లి కరుణాకర్, అనంతల మల్లేశం, మీస పార్వతి, పచ్చిమడ్ల మానస, కొంగరి వెంకట మావో, ముస్త్యాల బాల్ నర్సయ్య, మంద యాదగిరి, మేక సంతోష్, ఆలేటి యాదగిరి, శివ అంజయ్య, పాల్గొన్నారు.

## ప్రజావాణికి 35 ఫిర్యాదులు



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 06, (జనంసాక్షి):** నారాయణపేట జిల్లాకలెక్టర్‌లో సోమవారం జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి 35 వినతులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పాట్నాయక్ అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచంద్ర, ఏవో జయసుధ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

• బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య




**మఖ్తల్, జనవరి 06, (జనంసాక్షి):** మక్తల్ భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో పార్టీ సంస్థాగత సమావేశము మక్తల్ పట్టణంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాట్లాడుతూ కొత్తగా ఎన్ని కైన బూత్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులకు పార్టీ పరంగా చేపట్టబోయే కార్యక్ర మాలను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని సంవత్సరం గడుస్తున్న 6 గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను, రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాటం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ కొండయ్య, జిల్లా నాయకులు సుకన్య శేఖర్, బిజెపి అర్బన్ మండల ప్రధాన కార్యదర్శులు నరేందర్, కురువలింగం, మాజీ వార్డు సభ్యులు బుగ్గప్ప, సత్యనారాయణ, రాజశేఖర్ బీజేవైఎం మండల అధ్యక్షులు నరసింహ, నాగరాజు గౌడ్, రాకేష్, రాజు, ఆంజనేయులు, నాగరాజ్, శ్రీని వాసులు, పాల్గొన్నారు.

## నేటి నుంచి బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు

• మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**మఖ్తల్, జనవరి 06, (జనంసాక్షి):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన రైతు భరోసా పథకం కింద ఎకరానికి 15000 ఇస్తామని చెప్పి 12000 ఇస్తామని మాట తప్పి తప్పినందుకు నిరసనగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఈ నెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 7న మంగళవారం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 8న ఆత్మకూర్, 9న అమర చింత, 10న కృష్ణ, మాగనూర్, నర్వ, ఉట్కూర్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమాలకు ఆయా మండలంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఉపాధి హామీ పథకం డిమాండ్స్ గోడ వాల్ పోస్టర్ విడుదల



**మల్దకల్, జనవరి 6, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండల సూపర్డెంట్ పెద్ద నరసన్న తో ఐదు రకాల డిమాండ్స్ సంబంధించిన గోడ వాల్ పోస్టర్ను విడుదల చేశారు. తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ మండల కోఆర్డినేటర్ టి పద్మ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా జోగులాంబ జిల్లా ప్రధాన కార్యదర్శి జి నర్సింలు హాజరయ్యారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమును కాపాడుకుందాం ఈ పథకము పేద కూలీల వరము లాంటిది. పని వద్ద సౌకర్యాలు నిమిత్తము నీరు నీడ ప్రథమ చికిత్స కిట్లు ఇవ్వాలి. ఒక కుటుంబానికి జాబ్ కార్డు కాకుండా ఒక వ్యక్తికి ఒక ఆర్థిక సంవత్సరములో 200 రోజులు పని చేసుకోవడానికి వీలు కల్పించి తక్షణమే జాబ్ కార్డులు వ్యక్తిగత జాబ్ కార్డు ఇవ్వాలని, పనిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మరణించిన కూలీలకు తక్షణమే ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలి. మొబైల్ ఫోటో క్యాప్చర్ విధానాన్ని రద్దు పరచాలి. పనిచేస్తున్న వారికి పారా, గడపార, గంప తాగునీరు తెచ్చుకోవడానికి కడవలు ఉచితంగా పంపిణీ చేయాలి. పనిచేసిన కూలి వేతనాలు వారం రోజుల తర్వాత కూలీల అకౌంట్లో నమోదు కావాలి డిమాండ్ చేశారు. మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి, టైపిస్టు రెహమాన్ పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా చ్కైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు

• జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



**గద్వాల నడిగడ్డ, జనవరి 6, (జనంసాక్షి):** జోగుళాంబ గద్వాల జిల్లా పరిధిలో చైనా మాంజ పై నిషేధం విధించడం జరిగిందని, జిల్లాలో ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఒక ప్రకటనతో తెలిపారు. రాబోయే సంక్రాంతి పండగ సంద ర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీ లు నిర్వ హించడం జరుగుతుందని, న్కెలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చ్కైనా మాంజాలతో పర్యవరణానికి విపత్తుగా మారడంతో పాటు చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, చ్కైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. చైనా మాంజను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారు. అదే క్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గుర్కెన సందర్భాలు అనేకం ఉన్నాయనీ ,ఈ నేపథ్యంలో చైనా మంజా నిషేదించాం అని ఎస్పి తెలిపారు. చైనా మాంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించిందనీ, పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే. చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా కూడా వుంటుంది అని తెలిపారు. జిల్లా పరిధిలో అన్ని ప్రాంతాల్లో చ్కైనా మాంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకొవడం జరుగుతొందని ప్రధానంగా ప్రజలు సైతం చ్కైనా మాంజా వినియోగించకుండా ఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేసు కోవాలని, అలాగే ఎవరైనా చ్కైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

## కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పట్టు కొమ్మలు

• వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో, జనవరి 06, (జనంసాక్షి):** కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు గుండెల్లో పెట్టి చూసుకుంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పెద్దమందడి మండలం బుగ్గపల్లి తాండలో సోమవారం ఆయన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గిరిజన మహి ళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు నిరుపేదలందరికీ ఎంతగానో ఉపయోగపడ తాయని గ్రామాల్లోని నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు. పథకాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ ఎంపిటీసీ సత్య రెడ్డి, రామచంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రమేష్ యాదవ్ స్థానిక నాయకుడు గోపాల్ నాయక్, గట్టు యాదవ్, టైలర్ రవి, రాఘవేందర్, బాలు, మంగ్యనాయక్, భీమ్ సింగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలిసిన సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల పార్ట్ టైం టీచర్ల




**మఖ్తల్, జనవరి 06, (జనంసాక్షి):** ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో పార్ట్ టైం టీచర్లకు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు నెలలుగా సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల పార్ట్ టైం టీచర్స్ కు వేతనాలు అందక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిగతా గురుకులలతో పోలిస్తే సోషల్ వెల్ఫర్ గురుకులాలో పార్ట్ టైం టీచర్స్ వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయి. అవి కూడా సరైన సమయానికి రావటంలేదు. ఈ విద్య సంవత్సరంలో ఇలాంటి పరిస్థితి ఉన్నది. కాబట్టి అధికారులు స్పందించి వేతనాలను వెంటనే విడుదల చేయాల్సింది గా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, ఉన్నత అధికారులతో మాట్లాడి, వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## విశ్వకర్మ సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** అఖిల భారత విశ్వ కర్మ సంఘం జిల్లా నూతన కార్యవర్గన్ని సోమవారం నారాయణ పేట పట్టణంలోని మొనప్ప స్వామి దేవాలయం ఆవరణలో జరిగిన ఆసంఘం సమావేశంలో ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షులు వెంకట య్య గౌరవధ్యక్షులు నాగేందర్ చారి ప్రధాన కార్యదర్శి రాజప్ప చారి ఉపాధ్యక్షులు నాగమ్మ, కోశాధికారి దత్త త్రేయ చారి సలహా సభ్యులు దేవన్న చారిలను ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయిం చారు. విశ్వ కర్మ జిల్లా మండలాల కులాబాం దవులు పాల్గొన్నారు.

## సంపత్‌కు నూతన శుభాకాంక్షలు తెలిపిన నడిగడ్డ కాంగ్రెస్ నేతలు



**గద్వాల నడిగడ్డ, జనవరి 6, (జనంసాక్షి):** హైదరాబాదులోని తన నివాసంలో సోమవారము అలంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసీ సీ కార్యదర్శి డాక్టర్ ఎస్ఎ సంపత్ కుమార్‌కి, తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ఎస్ దీపక్ ప్రజ్ఞకి శాలువాతో సత్కరించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన నడిగడ్డ కాంగ్రెస్ నాయకులు.తెలంగాణ రాష్ట్ర టెలి కాం సలహా కమిటీ మెంబర్ ఇస్మాయిల్, జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి టెంపుల్ కమిటీ మెంబర్ రామాపురం జగదీ శ్వర్ గౌడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ మహమ్మద్ సిరాజ్, పాల్గొన్నారు.

## నిద్రిస్తున్న తమ్ముడుపై కత్తితో దాడి చేసిన అన్న

• ఐదు కత్తిపోట్లతో హాస్పిటల్‌లో ఉన్న బాధితుడు కొట్ర అర్జునయ్య



**అచ్చంపేట, జనవరి 6, (జనం సాక్షి):** అచ్చంపేట మండలం సిద్దాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొ మ్మనపల్లి గ్రామంలో తమ్ము డుపై అన్న కత్తితో దాడి చేసిన సంఘటన సోమవారం ఉదయం చోటు చేసు కుంది. సమాచారం మేరకు కొట్ర అర్జునయ్య అనే వ్యక్తి తన ఇంట్లో నిద్రిస్తుండగా సోమవారం తెల్ల వారుజామున కుటుంబ కలహాలతో కొట్ర వేణుగోపాల్ తన తమ్ముడిని కత్తితో ఐదు కోట్లు పొడిచారని గ్రామస్తులు తెలిపారు. అచ్చంపేట ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి తరలిం చినట్లు సమాచారం. ఈ విషయంపై సిద్దాపూర్ ఎస్సై పవన్ కుమార్‌ను జనంసాక్షి ఫోన్ ద్వారా వివరణ కోరగా బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్న అని తెలిపారు.

## రైతులకు 15000 రైతు భరోసా ఇవ్వాల్సిందే

• బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్



**వీపనగండ్ల, జనవరి 6, (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో రైతులకు రైతు భరోసా 15 వేల రూపాయల ఖచ్చితంగా ఇవ్వాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికలలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా ద్వారా 15 వేల రూపాయలు ఇస్తానని వాగ్దానం చేసినట్టుగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యువ నాయకులు ముంత శివ యాదవ్, చాపల సాయిబాబా, వేణుగోపాల్ రెడ్డి, మౌలాలి పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం

• ప్రజావాణికి 47 దరఖాస్తుల స్వీకరణ
• జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, జనవరి 6, (జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాలకు చెందిన 47 మంది తమ సమస్యల పరి ష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిం చి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ్ రావులతో కలసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన



**మల్దకల్, జనవరి 6, (జనంసాక్షి):** రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా,రైతాంగానికి సంఘీభావంగా ఎన్నికల ముందు ప్రతీ రైతుకు రైతు భరోసా సాయం కింద ఎకరాకు రూ.15,000 ఇస్తానని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఎకరాకు రూ.12,000 మాత్రమే ఇస్తామంటూ మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండల కేంద్రాల్లో బస్టాండ్ వద్ద నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 15,000/- రూపాయలను రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో, బిఆరెస్ పార్టీ నాయకులు డి శేఖర్ నాయుడు, తిరుమల్, నాగరాజు, సుధాకర్, అగ్గి నడిపెన్న, వీరేష్ గౌడ్, పుణ్యమూర్తి, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఉంటాం

• చైర్మన్ కరుణ శ్రీ సాయినాథ్



**పెబ్బేరు, జనవరి 6, (జనంసాక్షి):** వనపర్తి రోడ్డు విస్తరణ లో ఇల్లు కోల్పోయిన బాధితులకు అండగా ఉంటామని మున్సిపల్ చైర్ పర్సన్ కరుణ శ్రీ సాయినాథ్ హామీ ఇచ్చారు. సోమవారం మున్సిపల్ కార్యా లయంలో బాదితుల తో సమావేశం నిర్వహించారు. వనపర్తి రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతున్న బాధితులు నష్టపరిహారంగా డబల్ బెడ్రూ మ్ లేదా ఓపెన్ ప్లాట్‌లలో ఏదో ఒకటి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా మని స్పష్టం చేశారు. అలాగే రోడ్డు విస్తరణకు అడ్డుగా మిగిలి ఉన్న ఇళ్లను తొందరగా తీసివేయుటకు సహకరించాలని కోరారు. పెబ్బేరు అభివృద్ధికి తోడ్పాటు అందించారని కొనియాడారు. ఈకార్యక్రమంలో వైస్ ఛైర్మన్ కర్రెస్వామి కౌన్సిలర్లు చిన్న ఎల్లరెడ్డి, మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు మరియు రోడ్డు విస్తరణ బాధితులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడిని పరామర్శించిన ఎమ్మెల్యే సునీత రెడ్డి



**చిలప్ చేడ్, జనవరి 6, (జనంసాక్షి):** మండలంలోని రాందాసుగూడ గ్రామానికి చెందిన నూలి బాబురావు మండల యూత్ ఉపాధ్యక్షులు వారి తల్లి స్వర్గస్తులైనందున వారి కుటుంబాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పరామర్శించడం జరిగింది. బాబు రావుకి వారి కుటుంబ సభ్యులకు ఎల్లపుడు నేను మాపార్టీ అండగా ఉంటామని సునీత రెడ్డి అన్నారు. వారితో పాటు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి గ్రామ తాజా మాజీ సర్పంచ్ అంకం యాదగిరి మండల తాజా మాజీ సర్పంచులు గోపాల్ రెడ్డి ముకుంద రెడ్డి కోలా బిక్షపతి నరసింహారెడ్డి శంకర్ నాయక్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ యాదగిరి ముదిరాజ్ గ్రామ టిఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి మధుసూదన్ తాటి శేఖర్ మల్లేశం వివిధ గ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు జేపీసీ విస్తృత స్థాయి సమావేశం

- జేపీసీ చైర్మన్ డాక్టర్ పరమేశ్వర్



**చేర్యాల, జనవరి 6, (జనంసాక్షి):** గత నెలలో చేర్యాల డివిజన్ ఏర్పాటు కోసం సంబంధించి సిద్దిపేట కలెక్టర్‌కు సమర్పించిన వినతి పత్రం వారి స్పందనకు సంబందించి చర్చ, భవిషత్తు కార్యచరణ కార్యక్రమాలపై నేడు మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు జేపీసీ చేర్యాల కార్యాలయంలో జరిగే సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నాలుగు మండలాల జేపీసీ ముఖ్య నాయకులు హాజరుకావాలని ఆయన కోరారు.

## కెసిఆర్‌ను కలిసి ఆశీర్వాదాలు తీసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 6, (జనంసాక్షి):** మెదక్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. నియోజవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పార్టీ నాయకులు పద్మాదేవేందర్ రెడ్డిని హైదరాబాదులో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పద్మాదేవేందర్ కుటుంబ సభ్యులతో కలిసి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫామ్ హౌస్‌కి వెళ్లారు. ఈ సందర్భంగా కెసిఆర్‌కు పుష్పగుచ్చం అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. పద్మాదేవేందర్ రెడ్డి కెసిఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నిరుపేదలకు అండగా శివకుమార్ ఫౌండేషన్

- బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తిరుమల లావణ్య



**చారకొండ, జనవరి 6, (జనంసాక్షి):** నిరుపేదలకు అండగా ఉండేందుకే శివకుమార్ ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తిరుమల లావణ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలికాలం నేపథ్యంలో తన వంతుగా దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. నిరుపేదలకు అండగా ఉండి తమకు అండగా ఉండటమే తన లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి చింతపల్లి కిరణ్ గౌడ్, నాయకులు సురకారపు అనిల్ గౌడ్, పబ్బు రఘు గౌడ్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి సాయమందిస్తా : ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను కలిసిన టీయూడబ్ల్యుజె (ఐజేయూ) నాయకులు



**నాగర్ కర్నూల్, ఆర్సీ, జనవరి 6, (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ సమాజ శ్రేయస్సు కాంక్షించే జర్నలిస్టుల సంక్షేమం కోసం తనవంతుగా సహకరిస్తానని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. టీయూడబ్ల్యుజె (ఐజేయూ) జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఎంఎల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డిని కలిసిన జర్నలిస్టులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన తాలుకా కార్యవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, జర్నలిస్టు వృత్తికి న్యాయం చేసేలా ప్రజా సమస్యలతో పాటుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. జర్నలిస్టులు ఏ సమ యంలో తనను సంప్రదించినా అందుబాటులో ఉంటానన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుపై సానుకూలంగా స్పందిస్తూ నిబంధనల ప్రకారం అర్హులకు అందించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యుజె (ఐజే యూ) సీనియర్ నాయకులు పలుస విజయ్ కుమార్ గౌడ్, తాలూకా ప్రధాన కార్యదర్శి గుంటి సాయిలు సాగర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మొహమ్మద్ దర్వేష్ ఖాద్రి, హౌజింగ్ రిప్రెజెంటేటివ్ దినకర్ రావు, లీగల్ అడ్వైజర్ రాంబాబు, కోశాధికారి అల్లంపల్లి రమేష్, ఉపాధ్యక్షులు గోరెటి శ్రీరాములు, జంగిటి రామ్ ప్రకాష్, జాయింట్ సెక్రటరీలు నజీర్ అహ్మద్, మస్కూరి బంగారయ్య, కార్యవర్గ సభ్యులు మన్యం, మిద్దె బంగారయ్య, హకీమ్ భరత్, ఆర్.సాయిబాబు, బైరెడ్డి వెంకట్ రెడ్డి, సీనియర్ జర్నలిసులు కందికొండ మోహన్, పుట్టపాగ వెంకటస్వామి, కందికొండ రమేష్, కొండ కింది మాధవ రెడ్డి, తిప్పర్తి విజయ్, కృష్ణమాచారి, స్వామి, లింగం, గంధం ప్రసాద్, ఆంజనేయులు గౌడ్, సుదర్శన్, ముబీన్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

## అప్పు తిరిగి చెల్లించమన్నందుకు హత్య చేసిన ఇద్దరికీ జీవిత ఖైధు

- రూ. 15,000 జరిమానా
- జిల్లా ఎస్.పి. డి. ఉదయ్ కుమార్ రెడ్డి



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 6, (జనంసాక్షి):** ఇచ్చిన అప్పు తిరిగి చెల్లించమ న్నందుకు హత్య చేసిన ఇద్దరికీ జీవిత ఖైదుతో పాటు రూ. 15,000 జరి మానా విధిస్తూ జిల్లా ప్రిన్సిపల్ డిస్టిక్ సెషన్స్ జడ్జి పి. లక్ష్మీ శారద సోమ వారం తీర్పు ఇచ్చినట్లు జిల్లా ఎస్పీపీ డి ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్జిమెంట్‌కు సంబంధిం చిన పూర్తి వివరాలు వెల్లడించారు. అమీన్పూర్ మండలం కృష్ణారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కొలను రామకృష్ణ, కొలను ప్రసాద్ అనే వ్యక్తులు అదే గ్రామానికి చెందిన దొంతి నారాయణ దగ్గర కొంత డబ్బును అప్పుగా తీసు కున్నారు. ఆ డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఉండేందుకు ఏడుపాయాల దేవ స్థానం వద్ద కు దొంతి నారాయణను తీసుకొని వచ్చి దాసోజు పాపన్నపేట మండలం నాగసాన్పల్లి శివారులోని ఏడుపాయల్లో దాసు జి ఫంక్షన్ హాల్ రేకుల షెడకు కొద్ది దూరంలో దొంతి నారాయణ అనే వ్యక్తి ని కత్తితో గొంతు కోసి చంపిన ఘటనలో నాగసాన్పల్లి విఆర్ఓ కొత్తపల్లి ప్రభు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. అట్టి నేరాన్ని విచారించి పాపన్న పేట్ పోలీసు వారు కేసు నమోదు చేసి సాక్షాదారాలను కోర్టుకి నివేదించడ మైనదని అన్నారు. పూర్తి సాక్షాదారాలను పరిశీలించిన జిల్లా ప్రిన్సిపల్ డిస్టిక్ సెషన్స్ జడ్జి పి. లక్ష్మీ శారద అట్టి నేరాన్ని ఇద్దరికీ జీవిత ఖైధు మరియు జరి మానా 15,000 రూపాయల జరిమానా విదించినారని తెలిపారు. కేసు యొక్క పూర్తి సాక్షాదారాలను సేకరించి నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన సిబ్బందిని ఈ సంధర్భంగా అభినందించారు.

## ప్రయాణికులకు రోడ్డు భద్రతపై అవగాహన

- ఎస్సై రంజిత్ రెడ్డి




**కౌడిపల్లి, జనవరి 6, (జనంసాక్షి):** మెదక్ జిల్లా కౌడిపల్లి పోలీస్ స్టేషన్ ముందు స్థానిక ఎస్ఐ రంజిత్ రెడ్డి, ఆధ్వర్యంలో జనవరి 1, 2025 నుండి జనవరి 31, 2025 వరకు జరగనున్న రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ రూల్స్ వారోత్సవాల్లో భాగంగా వాహనదారులకు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వాహనదారులకు అవగాహన నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలను పాటిం చాలని, ప్రజలను రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనదేనని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన పత్రాలు ఆర్ సి, లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, వాహనాలకు సంబంధించిన అన్ని రకాల పత్రాలు వాహనాల టూల్ బాక్స్ లో భద్రపరుచుకోవాలని. అలాగే రోడ్ల పైన వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి కఠిన చర్యలు తప్పవని అన్నారు. సరదా కోసం మైనర్ బాల బాలికలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ప్రధాన రహదారులపై నిత్యం జరుగుతున్న యాక్సిడెంట్లు జరగకుండా అరికట్టేందుకు వాహనదారులకు పూర్తిగా వివరించారు. రాంగ్ రూట్లో వెళ్లే వారికి, వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపే వారు, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడిపేవారు, పోలీసులకు దొరికితే వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ప్రతి ఒక్క వాహనదారులు పోలీసులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రంజిత్ రెడ్డితో పాటు ఎస్ఐ విట్టల్, కానిస్టేబుల్ రాకేష్, శ్రీకాంత్, హోంగార్డు శంకర్, లింగేష్, పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా రంగాపూర్ జాతర

- ఎంఎల్ఏ డా చిక్కుడు వంశీకృష్ణ
- రంగాపూర్ జాతర గంధం ప్రభ ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లు చేయండి





**అచ్చంపేట, జనవరి 6, (జనంసాక్షి):** మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలోని ఉమామహేశ్వర ఆలయంలో జరగబోయే బ్రహ్మోత్సవాలు, రంగాపూర్ ఉర్సు జాతర ఏర్పాట్లపై ఎమ్మెల్యే చిక్కుడు డా. వంశీకృష్ణ సోమవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 15 నుండి 22 వరకు జరిగే రంగాపూర్ జాతర ప్రభ గందోత్సవం శ్రీ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించిన స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ.. ఆర్డీవో మాధవి డిఎస్పి శ్రీనివాసులు, ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ బి మాధవరెడ్డి, దర్గా కమిటీ చైర్మన్ మహ్మద్ రఫీ, సిఐ రవీందర్, ఎస్సైలు, రంగాపూర్ పెద్దలు నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనార్టీ నాయకులు రంగాపూర్ గ్రామ దర్గా తండా నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులర్ చేయాలి

• నిరవధిక సమ్మె 28వ రోజు





**గద్వాల నడిగడ్డ, జనవరి 6, (జనంసాక్షి):** 28వ రోజు సమ్మెలో వినూత్న కార్యక్రమంలో భాగంగా సోమవారం సమగ్ర శిక్ష ఉద్యోగులు స్మృతివనం దగ్గర ధూంధాం ప్రోగ్రాం నిర్వహిస్తూ ధూమ్ దాం ప్రోగ్రాంలో పాటలు పాడుతూ, కబడ్డీ ఆడుతూ సమ్మెను కొనసాగిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అప్పటివరకు పే స్కేల్‌ను అమలు చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన తెలిపారు. మహిళ సమగ్ర శిక్ష ఉద్యోగులు, పురుష అభ్యర్థులు ధూంధాం ప్రోగ్రాంలో భాగంగా కబడ్డీ ఆడుతూ ఒక టీము రెగ్యులర్ టీము, మరొక టీం పే స్కేల్ టీం అంటూ కబడ్డీ ఆడటం జరిగింది. దీనిలో రెగ్యులర్ టీం గెలవడం జరిగిందనీ, సమగ్ర శిక్ష లోని ఉద్యోగస్తులందరూ రెగ్యులర్ చేయాలని నిరసన తెలుపుతూ ధూమ్ ధాం ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసనలు తెలిపారు.

## టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షల హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోండి

• జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్, ఆర్సీ, జనవరి 6, (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ టైలరింగ్, డ్రాయింగ్ టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు జనవరి 11 నుంచి నిర్వహించనున్నట్లు, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని డీఈవో రమేష్ కుమార్ సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ, డ్రాయింగ్ లోయర్, హయ్యర్ పరీక్షలు జనవరి 11 నుంచి 17వ తేదీ వరకు ఎంపిక చేసిన పరీక్ష కేంద్రాలలో జరుగు తాయని వివరించారు. డ్రాయింగ్ లోయర్, హయ్యర్ పరీక్షలు 11,12,16,17 తేదీలలో ఉదయం, మధ్యాహ్నం ఉంటాయన్నారు. టైలరింగ్, ఎంబ్రాయిడరీ లోయర్ పరీక్షలు జనవరి 11వ తేదీన (ఒకరోజు) ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలు నిర్వహిస్తామన్నారు. హయ్యర్ పరీక్షలు జనవరి 12వ తేదీ ఉదయం, మధ్యాహ్నం, 16వ తేదీ ఉదయం జరుగుతాయని పేర్కొన్నారు. హాల్ టికెట్లను జనవరి 5వ తేదీ నుండి %www.bse.telangana.gov.in% వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని డీఈవో రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పిఆర్టియు, క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట, జనవరి 6, (జనంసాక్షి):** పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పిఆర్టియు టీఎస్ నూతన సంవత్సర క్యాలెండరును అచ్చనసభ్యులు శ్రీ చిక్కుడు వంశీకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అతిపెద్దదైన పిఆర్టియు సంఘం ఐదు దశాబ్దాలుగా ఎల్లవేళలా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పాఠశాల విద్య సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉంటూ కృషి చేయడం అభినందనీయమన్నారు నూతన సంవత్సరంలో ఉపాధ్యాయులందరూ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు నాగర్ కర్నూలు జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ సభావాట్ బిచ్య నాయక్. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ తుమ్మల సురేందర్ రెడ్డి. మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీ సూర్య శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర బాధ్యులు శ్రీ మల్లికార్జున్, పురుషోత్తం శ్యాంసుందర్ గౌడ్ పాపిశెట్టి శ్రీనివాసులు మంతటి శ్రీనివాసులు తాహెర్ పాష, వెంకటేశ్వరరావు, జిల్లా బాధ్యులు తుకారం హరిలాల్, వెంకటరాజు, చందూలాల్. సీతారాం. వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పూర్ణ స్వామి పాండు గౌడు నరసింహారెడ్డి, లాల్ సింగ్ లక్ష్మణ్, నిరంజన్, అమీర్ పాషా శ్రీనివాసులు శివప్రసాద్ జేత్య, లక్ష్మణ్, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**వీపనగండ్ల, జనవరి 6, (జనంసాక్షి):** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు ఆయన చెక్కులను వీపనగండ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. పేద, మధ్య తరగతి ప్రజలకు రాజకీయ పార్టీలకు అతీతంగా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థికంగా ఆదుకోవడానికి సీఎం సహాయ నిధి చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వేలాది పేద ప్రజలు వైద్య సేవలు చేయించుకొని ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా సీఎం సహాయ నిధి చాలా ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క విష్ణు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాము రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎత్తం కృష్ణయ్య, ఎస్.వెంకటయ్య, బసవరాజ్ గౌడ్, సంగం వెంకటయ్య,ముదిగొండ గోపి, కావలి మహేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులు అందుకున్న లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో సత్తా చాటాలి

• మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి : ఎడ్మ శ్రీను యాదవ్



**అచ్చంపేట, జనవరి 6, (జనంసాక్షి):** ఈనెల 4 తేదీ నుండి హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో నాగర్ కర్నూల్ జిల్లా జట్టు క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్ కోరారు. జిల్లా నుండి 20 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. 30 సంవత్సరాల నుండి 90 సంవత్సరాల పైబడిన విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారని అన్నారు. ఎంపికైన క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

• ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ





**అచ్చంపేట, జనవరి 6, (జనంసాక్షి):** నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ 270 చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 137 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పేదలకు వరం నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరూ కూడా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన నాయకులు తాసిల్దార్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా ప్రజావాణిలో 17 ఫిర్యాదులు



**నాగర్ కర్నూల్, ఆర్సీ, జనవరి 6, (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా సోమవారం ప్రజావాణి కి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 17 ఫిర్యాదు దారులు వచ్చారు, ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. తగు న్యాయం గురించి 05. భూమి పంచాయతీలు 12.

## సునామ జెకిని మాత ఉత్సవాలను జయప్రదం చేయండి

• ఆరెకటిక సంఘం మండల నాయకులు రమేష్



**వీపనగండ్ల, జనవరి 6, (జనంసాక్షి):** అఖిలభారత ఆరకటిక కులదేవతలు అయినా సునామ జకిని మాత జాతర ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో ఆరెకటిక కుల సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాల గోడపత్రికలను విడుదల చేశారు. మాట్లాడుతూ. ఫిబ్రవరి 6,7 తేదీల్లో గుత్తి పట్ట ణంలో జరగనున్న ఉత్సవాల్లో అందరూ పాల్గొని జయప్రదం చేయా లని జిల్లా ఆరెకటిక సంఘం నాయకులు రమేష్ మండల నాయకులు శివాజీ,శంకర్ జి.వెంకట్రావు. ఫోటో స్టూడియో రఘు, యాదగిరి హరికృష్ణ కోరారు.

## మంద కృష్ణ, ప్రవీణ్ కుమార్ కలయిక శుభపరిణామం

• ఎమ్మార్పీఎస్ నేత కల్మూరి వెంకటేష్



**వనపర్తి, జనవరి 06, (జనంసాక్షి):** ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ, బీఆర్ఎస్ నేత మాజీ ఐపీఎస్ అధికారి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సోమవారం హైదరాబాద్‌లో సమావేశం కావడం శుభ పరిణామమని ఎమ్మార్పీఎస్‌నే కల్మూరి వెంకటేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎస్సీల వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా సాగిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం సుప్రీం కోర్టు తీర్పు ద్వారా అనేక అడ్డంకులను దాటుకొని విజయాన్ని సాధించుకున్న నేపథ్యంలో దాని అమలు కోసం చర్చించడం అభినందనీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకొచ్చుకోవడానికై మాదిగ నేతలను, మేధావులను, ఉన్నత అధికారులను ఐక్యం చేయడంలో భాగంగా ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ ప్రవీణ్ కుమార్ గారితో సమావేశం కావడం తదితరులను కలుపుకోవడం ఓ ముందడుగని అన్నారు. మాదిగ జాతి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వేల గొంతులు, లక్షల డప్పుల కార్యక్రమాన్ని విజయ వంతం చేయడానికి తన వంతు పాత్రను నిర్వహించాలని మంద కృష్ణ మాదిగ ప్రవీణ్ కుమార్‌ను కోరారని,ఎస్సీ వర్గీకరణ డిమాండ్ న్యాయమైనదని, సామాజిక న్యాయం అన్ని కులాలకు దక్కడం కోసం వర్గీకరణ అమలులోకి రావాలని అందుకు తన వంతు పాత్రను నిర్వహిస్తామని తెలిపారు. వివిధ మాదిగ ప్రజా సంఘాల నాయకులు ప్రకాష్ గారు, మిట్టపల్లి సురేందర్, దరువు ఎల్లన్న, నలిగంటి శరత్, పాటమ్మ రాంబాబు, ముప్పురి పురుషోత్తం పాల్గొన్నారు.

# విద్యార్థులకు కుటుంబ విహార యాత్రలుగా మారుతున్న విజ్ఞాన విహార యాత్రలు

**హుస్నాబాద్, జనవరి 06, (జనంసాక్షి):** చదువును అభ్యసించే విద్యార్థులకు విజ్ఞాన విహార యాత్రల పేరుతో కుటుంబ విహార యాత్రలు చేస్తున్నారని సిద్దిపేటలో ప్రజావాణిలో అడిషనల్ కరెక్టర్ కు విద్యార్థి నాయకులు గడిపే సుజిత్ కుమార్ ఫిర్యాదు చేశారు. విద్యార్థులకు ఆహ్లాదంగా ఉండే యాత్రలు అవసరము అని భావించి ప్రభుత్వం విజ్ఞాన విహార యాత్రలను పాఠ్య ప్రణాళికలో భాగంగా చేర్చి,. ఇందుకు తల్లి తండ్రుల ప్రోత్సాహం, హెడ్ మాస్టర్ల ప్రోత్సాహంతో యాత్రలకు తీసుకెళ్లవలసిన ఉపాధ్యాయులు మార్గదర్శకాలను ఉల్లంఘించి కొందరు హెడ్ మాస్టర్లు వారి కుటుంబ విహార యాత్రల కొరకు వినియోగించుకుని పిల్లల చేత అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి ఉచిత విహార యాత్రల సాధనంగా మార్చుకుంటున్నారని ఆరోపించారు. ఇటీవల హుస్నాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థుల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యటన మచ్చుకు ఉదాహరణ అని అన్నారు. ఆ పాఠశాల విద్యార్థులు ఆంధ్ర రాష్టంలోని రాజమండ్రి, సింహాచాలం, వైజాగ్ రిషికొండ బీచ్, అన్నవరం, ద్వారక తిరుమల సందర్శించారని,గతంలో జరిగిన ఎన్నో దుర్ఘటనలు గుర్తు చేశారు. ఇతర రాష్ట్రంలో పర్యటనలకు ఈ ఏడాది ప్రభుత్వం ఎటువంటి అనుమతులు, మార్గదర్శకాలను జారీ చేయలేదని అన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే నడుచుకోవాలని, సాధారణ యాత్రలు చేసే అధికారం వారికి ఎవరిచ్చారని గడిపే సుజిత్ కుమార్ ప్రశ్నించారు. పదవ తరగతి విద్యార్థులను ఎస్.ఎస్.సి. పరీక్షలకు సన్నద్ధం చేయవలసినది పోయి, పక్క రాష్టం లో 6 రోజుల పాటు విద్యార్థులను విహారయాత్రలకు తిప్పిన హుస్నాబాద్ మోడల్ స్కూల్ హెడ్ మాస్టరు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా వారి వెంట విద్యార్థి సంఘ నాయకులు గుల్ల సృజన్, ఎర్రవల్ చందు, పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు ఆరోగ్య సమాచార రిజిస్టర్లు పంపిణీ

**బిజినేపల్లి జనవరి 6 (జనంసాక్షి) :**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు గ్రామ ఆరోగ్య సమాచారం సేకరణకు ప్రత్యేకంగా రూపొందించిన అధునాతన రిజిస్టర్ ప్రతి ఆశా కార్యకర్త తప్పనిసరిగా తమ పరిధిలోని గ్రామాలు, గిరిజన తండాల నివాసం వాసుల పూర్తి ఆరోగ్య సమాచారాన్ని ఇంటింటా వెళ్లి సేకరించాలని, లట్టుపల్లిలో ఆశా కార్యకర్తలకు సోమవారం నాడు గ్రామ సమాచార రిజిస్టర్లు పంపిణీ లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బి నారాయణస్వామి చేసారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసిన గ్రామ ఆరోగ్య రిజిస్టర్లు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల పూర్తిగా సాధారణ వివరాలతో పాటు ఆరోగ్య విషయాలను సేకరించి నమోదు చేయవాలన్నని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమానికి గ్రామాలు గిరిజన తండాల్లోని ప్రతి ఒక్కరు సహకరించి పూర్తి స్థాయి సమాచారం అందించాలని కోరారు. విలేజ్ హెల్త్ రిజిస్టర్ లో సేకరించిన ఆరోగ్య సమాచారాన్ని అంతర్జాలంలో ఆన్ లైన్ ద్వారా నమోదు చేస్తామని అన్నారు.ముఖ్యంగా గ్రామాలు లట్టుపల్లి, మంగనూర్,గంగారం, గౌరారం,ఎర్ర కుంట తండా, లట్టుపల్లి గిరిజన తండాలు,గౌరారం గిరిజన తండాలు,గంగారం గిరిజనతాండాలలో ప్రతి ఆశ ఇంటింటా వెళ్లి సమాచారాన్ని పూర్తిగా సేకరించాలని సూచించారు. గ్రామస్థాయిలో అంగన్వాడి కార్యకర్త, గ్రామ కార్యదర్శి, మాజీ సర్పంచులు,గ్రామ నాయకులు, పెద్దలు, స్వచ్ఛంద సంస్థల వారి సహకారం అవసరమైన వారు పొందాలని సూచించారు.గిరిజన లందరికీ సికిల్ సెల్ రక్త పరీక్షలు ప్రత్యేకంగా గిరిజన తండాల్లో ప్రత్యేక శిబిరాల ద్వారా నిర్వహించాలని సూచించారు.రక్తపరీక్ష చేయించుకున్న వారికి రిజల్ట్ తెలియజేస్తూ ప్రత్యేకమైన కార్డును ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. తండాలలో సికిల్ సెల్ రక్త పరీక్షలకు గిరిజనులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి.ప్రసన్న, డాక్టర్ మేఘనా రెడ్డి,పర్యవేక్షకులు బాలమని, శశికళ, ఆరోగ్య కార్యకర్తలు జి.నగేష్, అబ్దుల్ సలీం, టి.యాదగిరి, బొజ్జమ్మ, హెలెన్, జాకీయ బేగం, వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులపై అలసత్వం తగదు



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 6 (జనంసాక్షి):** ప్రజావాణికి వచ్చే దరఖాస్తులపై అలసత్వం తగదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓపిడి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా (61) ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. పింఛన్ల కొరకు-03, భూ సమస్యల- 20, ఇందిరమ్మ ఇండ్ల కొరకు-11, ఇతర సమస్యలు-27 ఉన్నాయన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారం దిశగా అత్యంత ప్రాధాన్యతతో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా అర్జీలు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్కరించి, పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, అలాగే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో యూనస్, ఇతర శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# "జనంసాక్షి" కథనానికి స్పందన





జనంసాక్షి

కబ్జాకు గురైన.."గంగ్వార్ ఆర్టీసీ ప్రయాణికుల ప్రాంగణం"..!

**న్యాల్ కల్, జనవరి 06, (జనంసాక్షి):** జనవరి 06, సోమవారం ప్రచురించిన.. కబ్జాకు గురైన.."గంగ్వార్ ఆర్టీసీ ప్రయాణికుల ప్రాంగణం"..! "జనం సాక్షి" కథనానికి జహీరాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్, అధికారుల బృందం స్పందించారు. కబ్జాకు గురైన విషయాన్ని తెలుసుకున్న వెంటనే సోమవారం మధ్యాహ్నం డిపో మేనేజర్.. ఆర్టీసీ అధికారుల బృందంతో కలిసి నేరుగా పరిశీలించారు. ఆర్టీసీ బస్టాండుకు ఎదురుగా, ఆవరణలో రంజిత్, శేఖర్, మీనా కుమారీలు తాత్కాలిక రేకు డబ్బాలను ఏర్పాటు చేసుకొని గత కొన్ని నెలలుగా చిరు వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇద్దరు వ్యక్తులు మొబైల్ షాపులు, మీనా కుమారి ఫుట్వేర్ కొనసాగిస్తున్నట్టు ఆర్టీసీ అధికారుల బృందం గుర్తించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఏదేచ్ఛగా ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం చేసుకుని, కబ్జా చేసి వ్యాపారాలు చేయడం, ప్రయాణికులకు ఇబ్బందులకు గురి చేయడం చెట్ట విరుద్ధమని డిపో మేనేజర్ హెచ్చరించారు. రెండు రోజుల్లో వెంటనే ఖాళీ చేయాలని లేనిచో స్థానిక పోలీసుల సహకారంతో ఆర్టీసీ అధికారుల బృందం నేరుగా వచ్చి షాపులను, షాపులో ఉన్న సామాగ్రితో సహా స్వాధీనం చేసుకొని చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంగువార్ కూడలి వద్ద ఉన్న ప్రయాణికుల ప్రాంగణం శిథిలావస్థకు చేరుకుందని, కనీసం మరమ్మత్తులు చేపట్టేందుకు స్థానిక గ్రామ పంచాయతీ నిధుల ద్వారా మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. బస్టాండ్ మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు జిల్లా ఆర్టీసీ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని డిపో మేనేజర్ "జనం సాక్షి"కి వివరించారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**గద్వాల నడిగడ్డ, జనవరి 6 (జనంసాక్షి):** దౌదర్‌పల్లి సమీపంలో నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇండ్లను జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ సోమవారము క్షేత్ర స్థాయిలో సందర్శించి,లేఅవుట్ మ్యాప్, ప్రదేశ వివరాలు, నిర్మాణ పత్రాలు పరిశీలించారు.ఇళ్లను లోపల, బయట, పైకప్పు వరకు పూర్తిగా పరిశీలించి,పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, సకాలంలో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఇళ్లను త్వరగా అందజేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక వసతులైన నీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్లు, డ్రైనేజ్ వ్యవస్థ,సెప్టిక్ ట్యాంకులు,పరిసరాల శుభ్రత, సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం గోనుపాడు గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ దశరథ్, విద్యుత్ శాఖ డిఇ లక్ష్మీనాయక్, పంచాయతీ రాజ్ ఈ.ఈ రామ్ చందర్,ఇరిగేషన్ ఈఈ శ్రీధర్ రెడ్డి,తదితర అధికారులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల తుది జాబితా విడుదల


తుది ఓటర్ల జాబితాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం (06.01.2025) విడుదల చేశారు. 34-మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో 278 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని, 1,04917 మంది పురుషులు, 1,15987 మంది మహిళలు, 04 మంది థర్డ్ జెండర్ కలిపి మొత్తం 220908 సాధారణ ఓటర్లు ఉన్నారు. వీరిలో 9 మంది పురుషులు, 1 మహిళ ఎన్ఆర్ఐ ఓటర్లు.10 మంది ఉన్నారని, సర్వీస్ ఓటర్లలో 87 మంది పురుషులు, 2 మహిళలు కలిపి 89 మంది ఉన్నారు.37-నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 308 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని 1,11611 మంది పురుషులు, 118701 మంది మహిళలు, 05 మంది థర్డ్ జెండర్ కలిపి మొత్తం 2,30317 సాధారణ ఓటర్లు ఉన్నారు. వీరిలో(1) మంది పురుషులు ఎన్ఆర్ఐ ఓటరు ఉండగా, సర్వీస్ ఓటర్లలో 36 మంది పురుషులు, 02 మహిళలు కలిపి 38 మంది ఉన్నారు. మొత్తం జిల్లావారీగా 216528 మంది పురుషులు, 234688 మంది మహిళలు, 09 మంది థర్డ్ జెండర్ కలిపి 451225 సాధారణ ఓటర్లు ఉన్నారు. వీరిలో 10 మంది పురుషులు, 1 మహిళ కలిపి 11 మంది ఎన్ఆర్ఐ ఓటర్లు. సర్వీస్ ఓటర్లలో 123 మంది పురుషులు, 04 మహిళలు కలిపి 127 మంది ఉన్నారు.జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆదేశాల ప్రకారం, పై ఓటర్ల జాబితాలను సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో, ఈఆర్ఓ కార్యాలయాల్లో, ఏఈఆర్ఓ తహసీల్దార్ కార్యాలయాల్లో, అలాగే జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కార్యాలయంలో ప్రచురించారు. ఓటర్లు తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందని ధృవీకరించుకోవాలని, ఏవైనా పొరపాట్లు లేదా మార్పులు అవసరమైతే సంబంధిత బూత్ స్థాయి అధికారులను సంప్రదించాలని లేదా అధికారిక ఎన్నికల వెబ్‌సైట్‌ను సందర్శించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు.

## విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

- ఉర్కొండ ఎంపీడీవో కృష్ణయ్య

**ఉర్కొండ, జనవరి 6, (జనంసాక్షి):** మండలంలోని ముచర్లపల్లి, రాంరెడ్డిపల్లి గ్రామాల నర్సరీలను సందర్శించడం జరిగింది. ముచర్లపల్లి పాఠశాలను సందర్శించి విద్యార్థుల విద్యానైపుణ్యాలను విద్యార్థులచే ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాల పాఠ్యంశాలను ఎంపీడీవో కృష్ణయ్య చదివించి తెలుసుకోవడం జరిగింది. పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు పరిష్కారం కొరకు పంచాయతీ కార్యదర్శికి బాధ్యతలు అప్పగించడం జరిగింది. తదుపరి రెండు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో సూపర్ చెక్ చేయడం జరిగింది.





# మాయమైన డబ్బు రికవరీ

- బ్యాంక్ ఉద్యోగి ఖాతాలోంచి హుష్‌కాకీ..
- తిరిగి ఈ నెల చివరి నాటికి రికవరీ
- ఖాతాదారుల రూ.94 లక్షల75 వేలు కు రూ. 5 లక్షలు వడ్డీతో సహా చెల్లిస్తాం
- అచ్చంపేట ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ హుస్సేన్ భాష

**అచ్చంపేట, జనవరి 4 (జనంసాక్షి) :** పట్టణంలోని ఎస్ బి ఐ బ్యాంకులో ఖాతాదారులైన మోకురాల దాస్ గౌడ్, సునందల, అనిత, ఫరీదా బేగం, అరిగే శ్రీనివాసులు, నారమ్మ, బాలయ్య, లింగారెడ్డి, సునంద, హసీనా బేగం, జానమ్మ, మహేష్, లతోపాటు మరికొంతమంది మొత్తం 21 మంది అకౌంట్లో దాచుకున్న ఖాతాదారుల డబ్బులు సుమారు కోటికి పైగా మాయం చేయగా అందులో నుండి ముగ్గురికి మాత్రమే సెటిల్మెంట్ చేసుకున్నాడు 18 మందికి సంబంధించిన అకౌంట్ లో నుండి రూ. 95 లక్షలు బ్యాంకులో పనిచేస్తున్న క్లర్క్ కిరణ్ అనే ఉద్యోగి ఖాతాదారులకు తెలవకుండానే నేరుగా అకౌంట్ లో ఉన్న డబ్బులను మాయం చేసిన విషయం కలకలం మైన సంగతి తెలిసిందే. ఈ విషయంపై శనివారం ఎన్నారై అడ్వైజర్ కమిటీ మెంబర్ అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఖాతాదారులతో కలిసి బ్యాంకు మేనేజర్ ను కలిసి ఎప్పటి వరకు ఖాతాదారులకు సెటిల్మెంట్ చేస్తారని ఆయన మేనేజర్ ను ప్రశ్నించారు.

**ఈ నెల చివరి నాటికి ఖాతాదారులకు వడ్డీతో సహా చెల్లిస్తాం**

ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ హుస్సేన్ భాష మీడియాతో మాట్లాడుతూ 21 మధ్యలో ముగ్గురికి సెటిల్మెంట్ కాగా మిగిలిన 18 మంది ఖాతాదారులకు సంబంధించిన రూ. 94 లక్షలు ఉండగా ఈ అందరికీ వడ్డీ 5 లక్షలకు పైగా చెల్లించేలా బ్యాంకు రీజినల్ మేనేజర్, హైదరాబాద్ ప్రధాన బ్రాంచ్ కి ప్రతిపాదనలు సిద్ధం సిద్ధం చేశామని ఈనెల చివరినాటికి అందరికీ ఖాతాలో వడ్డీతో సహా చెల్లించేలా చర్యలు తీసుకుంటామని మేనేజర్ వివరించారు.

# మద్దెలబండ గ్రామ శివారులో పేకాట



**మల్దకల్ జనవరి 6 (జనంసాక్షి)** జోగులంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం మద్దెలబండ గ్రామ శివారులోని కనిగేలవాగు పక్కన మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో పేకాట రాయలపై పోలీసులు దాడులు చేశారు.సోమవారం పోలీసులకు పేకాట ఆడుతున్న విషయం గురించి సమాచారం అందిన తర్వాతమల్దకల్ ఎస్సై నందికర్ తోపాటు సిబ్బంది పేకాట స్థావరం పై రైడింగ్ చేయడానికి అక్కడికి చేరుకోగానే, పేకాట ఆడుతున్న వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించగా,ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.మిగతా కొందరు అక్కడి నుండి పారిపోయారు. స్వాధీనం చేసుకున్న వస్తువులునగదు23,400, మూడు మోటార్ సైకిళ్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఎస్సైఅక్కడ పంచనామ నిర్వహించి, స్వాధీనం చేసుకున్న వస్తువులతో పాటు నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.వారిపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగింది. గాంబ్లింగ్,బెట్టింగ్ ,వంటి అక్రమ కార్యకలాపాల విషయంలో "జీరో టోలరెన్స్" విధానం పాటించబడుతుందని ఆయన హెచ్చరించారు.

# ఉపాధ్యాయుల మందలింపుపై నేడు విచారణ!



**కృష్ణ, జనవరి 06 (జనం సాక్షి)** : కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామ మేరీ మెమోరియల్ పాఠశాలలో ఓ విద్యార్థి మాల వేసుకోవడంపై ఉపాధ్యాయులు ఆ విద్యార్థిని పలు అంశాలపై ప్రశ్నించగా పలువురు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేవలం ఐదు నిమిషాలు లేటుగా వచ్చినందుకు సదరు విద్యార్థిపై చేయిచేసుకున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పలువురు మాలధారులు ఎంఈవో నిజాముద్దీన్‌కు ఫోన్ చేసి తెలపగా.. నేడు ఇదే అంశంపై వచ్చి ఆరా తీస్తామని

# చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి న్యాయవాది వి. రజిని




**వీపనగండ్ల, జనవరి 7(జనంసాక్షి) :** ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి వి రజిని కోరారు.వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు వీపనగండ్ల గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పేదరికం నిర్మూలన పథకాల అమలు పై చట్టపరమైన అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా న్యాయమూర్తి వి రజిని హాజరై మాట్లాడారు. సమాజంలో ఎస్సీ,ఎస్టీ, దివ్యాంగులు, మహిళలు, చిన్నారులు వృద్ధులు, ప్రకృతి వైపరీత్యాల బాధితులు మూడు లక్షల లోపు సంవత్సర ఆదాయం ఉన్నవారికి లోక్ అదాలత్ ద్వారా న్యాయస్థానాలలో ఉచిత న్యాయ సేవలు పొందవచ్చు అని సూచించారు.చట్టం దృష్టిలో అందరూ సమానులేనని, అందరికీ న్యాయ సేవలు అందించాలన్నదే తమ ఉద్దేశమని అన్నారు.పేదరిక నిర్మూలన పథకాల అమలుపై చట్టపరమైన అవగాహన కలిగి ఉండాలని డి ఆర్ డి ఎ ఏపిడి భాషా నాయక్ అన్నారు. పేదరిక నిర్మూలన కోసం గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి పని కల్పించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 2005 సంవత్సరంలో ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందని, దానిద్వారా గ్రామాల లోనే కూలీలకు ఉపాధి పనులు కల్పిస్తూ వలసలను నివారించడం జరిగిందని, గ్రామీణ స్థాయిలో మహిళా సంఘాల ఏర్పాటు చేసి వారికి ఆర్థికంగా చేయూతను అందించడానికి మహిళా సమైక్య ద్వారా (సెర్ప్) సంఘాలను ఏర్పాటు చేసి స్వయం ఉపాధి అవకాశాల కోసం బ్యాంకుల ద్వారా రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు మరిన్ని అవకాశాలను కల్పిస్తుందని వివరించారు.సైబర్ నేరాలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలని,మొబైల్ ఫోన్లకు ఎలాంటి ఓటీపీ వచ్చిన స్పందించకూడదని, లింకులు ఓపెన్ చేయకూడదని ఎస్ఐ కే రాణి సూచించారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని ఆడపిల్లలపై వివక్షత చూపకూడదని, బ్రుణహత్యలు, గృహహింస బాలికలపై అఘాయిత్యాలు, కుటుంబ కలహాల సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, జిల్లా ఇన్చార్జి సిడిపిఓ లక్ష్మమ్మ, పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి, ఆయా గ్రామాల మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్‌లో సత్తాచాటిన జిల్లా క్రీడాకారులు

## మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్



**అచ్చంపేట జనవరి 5 (జనంసాక్షి)** గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో నాగర్ కర్నూల్ జిల్లా క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్ తెలిపారు.30 సంవత్సరాల నుండి 90 సంవత్సరాల పైబడిన విభాగాలలో 20 మంది క్రీడాకారులు పాల్గొని 8 పతకాలు సాధించారని అన్నారు. గెలుపొందిన క్రీడాకారుల వివరాలు : 30 సంవత్సరాల విభాగం లో శివ కుమార్ 5 కిలోమీటర్ల నడకలో బంగారు పతకం, హ్యామర్ త్రో లో రజత పతకం,35 సంవత్సరాల విభాగం లో రాందాస్ 5కిలోమీటర్ల నడక లో రజత పతకం,10 కిలోమీటర్ల పరుగు పందెంలో రజత పతకం,బాలరాజు 5 కిలోమీటర్ల నడకలో కాంస్య పతకం,40 సంవత్సరాల పైబడిన విభాగం లో లక్ష్మణ్ ట్రిపుల్ జంప్ లో రజత పతకం,ఆంజనేయులు జావెలిన్ త్రో లో కాంస్య పతకం,45 సంవత్సరాల పైబడిన విభాగంలో అంబోజు అనీల్ కుమార్ 800 పరుగు పందెంలో బంగారు పతకం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీలలో పతకాలు సాధించిన క్రీడాకారులను మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వడ్ల కమలాకర్, జాయింట్ సెక్రేటరీలు పరశురాముడు,సుభాషిణి, రాజన్ గౌడ్,కోశాధికారి బిక్షపతి, లీగల్ అడ్వైసర్ కర్నాటి శ్రీనివాసులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

